పగటి వేషగాళ్లతో జాగ్రత్త

- ఎన్నికలప్పుడే టీడీపీకి ప్రజలు గుర్తొస్తారు
- ధ్వజమెత్తిన ఎమ్మెల్యే ప్రసన్న



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

ఇందుకూరుపేట : గ్రామాల్లో టీడీపీ నేతలు పగటి వేషగాళ్ల వలే తిరుగుతున్నారని, వారితో జాగ్రత్తగా ఉండాలని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని లేబూరులో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను చూసి జీర్ణించుకోలేక పచ్చనేతలు గ్రామాల్లో చిచ్చుపెట్టేందుకు తిరుగుతున్నారన్నారు. ఎన్నికలప్పుడే వారికి ప్రజలు గుర్తుకు వస్తారని వెల్లడించారు. ఇచ్చిన మాట ప్రకారం విడతల వారీగా జనవరి నుంచి రూ.3 వేల పింఛన్‌ను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని వెల్లడించారు. ప్రజల కష్టసుఖాలు తెలుసుకుని వారి మనస్సులు దోచుకున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు. ఇప్పటికే అన్నివర్గాల ప్రజలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మేలు జరిగిందన్నారు. అంతే కాకుండా దీర్ఘకాలంగా ఉన్న భూ సమస్యలకు రీసర్వే ద్వారా శాశ్వత పరిష్కారం లభించిందన్నారు. ప్రతిఒక్కరూ జరిగిన మేలును గుర్తుచేసుకుని మరలా సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలన్నారు.

వైఎస్సార్‌సీపీలో వంద కుటుంబాల చేరిక

మండలంలోని లేబూరులో టీడీపీ నుంచి వంద మంది ఎమ్మెల్యే ప్రసన్న సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరంతా టీడీపీ చేసిన మోసాలకు విసిగి ఆ పార్టీని వీడి సంక్షేమం కోసం పాటుపడుతున్న వైఎస్సార్‌సీపీలోకి చేరినట్లు ఎమ్మెల్యే ప్రసన్న తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు నల్లపరెడ్డి రజత్‌కుమార్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ శ్రీనివాసులురెడ్డి, ఏపీఎల్‌ఏ చైర్మన్ విజయకుమార్, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ జయలక్ష్మి, డీసీఎమ్మెస్ డైరెక్టర్ సురేష్‌రెడ్డి, పార్టీ నేతలు నరేంద్రరెడ్డి, సురేష్‌రెడ్డి, బాబయ్య, మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.

జాగ్రత్తలు తీసుకోవాలి



మాట్లాడుతున్న ఈఆర్వో బాపిరెడ్డి

కొడవలూరు : ఎవరూ ఓటు హక్కు కోల్పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోవూరు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి బాపిరెడ్డి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బీఎల్వోలు, సూపర్‌వైజర్‌లతో గురువారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటర్ల జాబితాను పలు పర్యాయాలు పరిశీలించుకోవాలన్నారు. అదేవిధంగా ఓట్ల చేరికలు, మార్పులు, చేర్పుల విషయంలోనూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వీటి కోసం ఫారం 6, 7, 8 లను కేటాయించినట్లు తెలిపారు. కేటాయించిన ఫారం ద్వారానే చేరికలు, మార్పులు, చేర్పులు జరగాలని సూచించారు. ఎవరైనా ఓటు హక్కు కోల్పోయామని ఫిర్యాదు అందినా బీఎల్వోలు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. సమావేశంలో తహసీల్దార్ ఈ.రమాదేవి, డీటీ జి.మల్లికార్జున, ఆర్ఐ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

అన్నివర్గాలకు సంక్షేమం.. ప్రతి గ్రామంలో అభివృద్ధి


వెంకటాచలంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు


పొదలకూరు : సంక్షేమ పథకాల బోర్డును ప్రారంభించిన వైఎస్సార్‌సీపీ నేతలు


తోటపల్లిగూడూరులో వలంటీర్లకు కరపత్రాల కిట్‌ను అందజేస్తున్న పార్టీ నేతలు

- అందుకే వైఎస్ జగన్ సీఎం కావాలి
- అట్టహాసంగా 'ఏపీకి జగనే ఎందుకు కావాలి'

వెంకటాచలం : రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలకు సంక్షేమం, ప్రతి గ్రామంలో అభివృద్ధి పనుల ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మందల వెంకటశేషయ్య అన్నారు. మండల కేంద్రమైన వెంకటాచలం గ్రామ సచివాలయ పరిధిలో 'ఏపీకి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మందల వెంకటశేషయ్య మాట్లాడుతూ ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిఒక్కరి ఆదరాభిమానాలను చూరగొన్నారని పేర్కొన్నారు. పార్టీల ప్రమేయం లేకుండా అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారులకే అందిస్తున్నారని చెప్పారు. గత చంద్రబాబు పాలనలో కొత్త పింఛన్ మంజూరు కావాలంటే ఏళ్ల తరబడి ఎదురు చూడాల్సి వచ్చేదని, జగనన్న ప్రభుత్వంలో అర్హత ఉన్న ప్రతిఒక్కరికీ పింఛన్ మంజూరు అవుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మందా కవిత, వైస్ ఎంపీపీ కనుపూరు కోదండరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు కొణిదెన మోహన్‌నాయుడు, వైఎస్సార్‌సీపీ నేతలు కొణిదెన విజయభాస్కర్‌నాయుడు, షాజహాన్, శివ తదితరులు పాల్గొన్నారు.

పథకాల అమలును పరిశీలించాలి

పొదలకూరు : గృహసారథులు, వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు ఇంటింటికీ వెళ్లి పథకాల అమలు తీరును పరిశీలించాలని వైస్ ఎంపీపీ వేణుంబాక చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. పొదలకూరు సచివాలయం బిట్–1 పరిధిలో 'వై ఏపీ నీడ్స్ జగన్'(ఏపీకి జగనే ఎందుకు కావాలి) కార్యక్రమాన్ని గురువారం నిర్వహించి సంక్షేమ పథకాల వివరాల డిస్‌ప్లేను ప్రారంభించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి అందరు కలిసి పథకాల అమలు తీరుపై చర్చించారు. ఈనెల 24వ తేదీ వరకు ప్రతినిత్యం 20 ఇళ్లను సందర్శించి వారి వివరాలను తెలుసుకోవాల్సిందిగా సూచించారు. మండల జేసీఎస్ కన్వీనర్ బచ్చల సురేష్‌కుమార్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ పెదమల్లు రమణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు తెనాలి నిర్మలమ్మ మాట్లాడారు. అనంతరం ఎంపీడీఓ నగేష్‌కుమారి సచివాలయ వద్ద సంక్షేమ పథకాల డిస్‌ప్లే గురించి వివరించారు. కార్యక్రమంలో సెక్రటరీ బాలకృష్ణయ్య, వైస్ ఎంపీపీ సోమా అరుణ, సచివాలయ కన్వీనర్లు ఎస్‌కే అంజాద్, మూలి సతీష్‌కుమార్‌రెడ్డి, బి.భారతమ్మ, ఎమ్పీటీసీలు ఎస్‌కే షాకీరాబేగం, జి.లక్ష్మీకల్యాణి, సర్పంచ్ చిట్టెమ్మ, ఉపసర్పంచ్ వాకాటి శ్రీనివాసులురెడ్డి, పార్టీ నేతలు మద్దిరెడ్డి రమణారెడ్డి, జి.వేణుగోపాల్‌రెడ్డి, హేమంత్, డి.భాస్కర్‌రెడ్డి, ఎల్.ఆనంద్‌రావు పాల్గొన్నారు.


పొదలకూరు : పార్టీ జెండాను ఆవిష్కరించిన ప్రజాప్రతినిధులు

అర్హులందరికీ ఫలాలు

మనుబోలు : ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి అర్హులందరికీ సంక్షేమ ఫలాలను అందించిన ఘనత మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని ఎంపీపీ గుండాల వజ్రమ్మ అన్నారు. మనుబోలు సచివాలయం వద్ద సర్పంచ్ కంచి పద్మమ్మ ఆధ్వర్యంలో 'ఏపీకి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని జగనన్న అమలు చేస్తే, ఇందుకు భిన్నంగా చంద్రబాబు గతంలో ఇచ్చిన హామీలన్నింటినీ తుంగలో తొక్కారన్నారు. మోసపూరిత హామీలతో ప్రజలను మభ్యపెట్టడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని తెలిపారు. అన్నివర్గాల సంక్షేమం కోసం పాటుపడుతున్న జగనన్నను మరోసారి గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రసాద్, ఎంపీటీసీ రాజేశ్వరమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు బొమ్మిరెడ్డి హరగోపాల్‌రెడ్డి, కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి, దాసరి భాస్కర్‌గౌడ్, ముంగర రవీంధర్‌రెడ్డి, దాసరి మహేంద్రవర్మ, దువ్వూరు సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేస్తున్నారు కాబట్టే జగన్ కావాలి

తోటపల్లిగూడూరు : రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నారు కాబట్టే మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే ముఖ్యమంత్రి కావాలని నెల్లూరు ఏఎంసీ డైరెక్టర్ మన్నెం సుబ్రహ్మణ్యంగౌడ్ పేర్కొన్నారు. తోటపల్లిగూడూరు సచివాలయంలో 'ఏపీకి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం గురువారం అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యంగౌడ్ మాట్లాడుతూ ఇచ్చిన హామీల్లో 99 శాతం మేర అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. గ్రామస్థాయి నుంచే సుపరిపాలన అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన గ్రామ సచివాలయం, వలంటీర్ వ్యవస్థలు దేశానికే దిక్సూచిగా నిలిచాయన్నారు. నాడు టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీల పెత్తనంలో అర్హులకు అన్యాయం జరిగేదని, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అర్హులందరికీ న్యాయం జరుగుతోందన్నారు. వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు ఉప్పల శంకరయ్యగౌడ్ మాట్లాడుతూ పేదల సంక్షేమానికి పెద్దపీట వేసిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. జేసీఎస్ మండల కన్వీనర్ తలమంచి సురేంద్రబాబు మాట్లాడుతూ గడిచిన నాలుగున్నరేళ్ల పాలనలో జరిగిన మంచిని ప్రజలు గుర్తు చేసుకోవాలన్నారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం ద్వారా జరిగిన మేలును వివరించి ప్రజల అభిప్రాయాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. జెడ్పీటీసీ మాజీ సభ్యుడు మన్నెం చిరంజీవులగౌడ్, స్థానిక ఎంపీటీసీ సభ్యుడు కైలాసం శీనమ్మ, పార్టీ మండల నేతలు ఈదూరు రామాచార్యులు, అన్నం శ్రీహరి, నిడుగుంట మల్లికార్జున్, శ్రీను పాల్గొన్నారు.

విస్తృత ప్రచారం చేయాలి

ముత్తుకూరు : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని మండల సచివాలయ కన్వీనర్ నెల్లూరు శివప్రసాద్ అన్నారు. ముత్తుకూరు–1 సచివాలయంలో గురువారం జరిగిన 'ఏపీకి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. రాష్ట్ర మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ ప్రభుత్వం ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందన్నారు. రాబోయే ఎన్నికల్లో ఘన విజయం సాధించేందుకు వలంటీర్లు, గృహసారథులకు దోహదపడాలని సూచించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. ఎంపీపీ గండవరం సుగుణ, సర్పంచ్ బూదూరు లక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు వెంకటరమణయ్య, సూపరింటెండెంట్ లక్ష్మణరావు, ఎంపీటీసీ సభ్యులు వెంకటేశ్వర్లు, షేక్ నవీద్‌బాష, కె.లక్ష్మణరెడ్డి, ముత్యంగౌడ్, పంచాయతీ కార్యదర్శి చక్రం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


మనుబోలు : 'ఏపీకి జగనే ఎందుకు కావాలి' బ్రోచర్‌ను చూపుతున్న వైఎస్సార్‌సీపీ నేతలు


ముత్తుకూరు : మాట్లాడుతున్న సచివాలయ కన్వీనర్ శివప్రసాద్

నేడు మెగా రక్తదాన శిబిరం

పొదలకూరు : రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం ఉదయం 9 గంటలకు పట్టణంలోని నెల్లూరు మార్గం ద్వారకామయి కల్యాణ మండపంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తామని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పెదమల్లు రమణారెడ్డి గురువారం తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు శిబిరంలో పాల్గొనాల్సిందిగా కోరారు. యువకులు ముందుకొచ్చి రక్తదానం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.


క్లుప్తంగా

ఆలయ భూములకు కౌలు వేలం


వేలం నిర్వహిస్తున్న ఈఓ గిరికృష్ణ

బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : మండలంలోని జొన్నవాడలో కొలువైన మల్లికార్జున సమేత కామాక్షితాయి ఆలయ భూముల కౌలు వేలం గురువారం పెనుబల్లిలో జరిగింది. ఈ సందర్భంగా ఈఓ గిరికృష్ణ, చైర్మన్ లక్ష్మీసుబ్రహ్మణ్యం నాయుడు మాట్లాడారు. ఆలయానికి సంబంధించిన 38.15 సెంట్లకు మూడు సంవత్సరాల కాల పరిమితికి గానూ రూ.62,100 రాబడి వచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో దేవదాయ ధర్మాదాయశాఖ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పోషకాహారం తీసుకోవాలి


పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ఇందుకూరుపేట : గర్భిణులు అధిక పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని పీహెచ్‌సీ వైద్యాధికారులు డాక్టర్ కిశోర్, బ్రహ్మేశ్వరనాయుడు కోరారు. మండలంలోని జగదేవిపేట పీహెచ్‌సీలో ప్రధానమంత్రి మాతృత్వ అభియాన్ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలల్లో అన్నివసతులు ఉన్నాయని, గర్భిణులు ఇక్కడే ప్రసవాలను చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఈఓ శ్రీనివాసరావు, హెల్త్ ఎడ్యుకేటర్ సుధాకర్‌రావు, సూపర్‌వైజర్లు రమా తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎంపీ, ఎమ్మెల్యే పర్యటన

కోవూరు : మండలంలోని వేగూరు పంచాయతీలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి శుక్రవారం పర్యటిస్తారని డీఏబీ చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి గురువారం తెలిపారు. రూ.40 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ప్రారంభిస్తారని, అనంతరం 'ఏపీకి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. చివరగా గ్రామంలో కైలాసనాథస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారన్నారు.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు

- కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి


సిమెంట్ రోడ్లు, డ్రెయిన్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

ఇందుకూరుపేట : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు అని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని లేబూరు గ్రామంలో 'ఏపీకి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రసన్న గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం రూ.70 లక్షల నిధులతో పలు సిమెంటు రోడ్లు, డ్రెయిన్లను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన సాగిస్తున్నారన్నారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పలు రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. పార్టీలు, కులాలు, మతాలు, ప్రాంతాలు చూడకుండా అర్హతే ప్రమాణికంగా పథకాలు అందిస్తున్న ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అవినీతికి తావులేకుండా ప్రతి పథకాన్ని నేరుగా లబ్ధిదారుని బ్యాంకు ఖాతాలో జమ చేస్తున్నారని కొనియాడారు. సంక్షేమంతో సమానంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు కూడా శరవేగంగా జరుగుతున్నట్లు తెలియజేశారు. రాష్ట్రం అన్నివిధాలా ముందుకు సాగాలంటే మళ్లీ వైఎస్ జగన్‌నే ఆశీర్వదించాలని ఎమ్మెల్యే ప్రసన్న ప్రజలను విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుబ్బయ్య, ఎంపీడీఓ కె.నాగేంద్రబాబు, పార్టీ నాయకులు సదాశివారెడ్డి, కృష్ణమ నాయుడు, రవికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పెయ్యదూడల ఉత్పత్తిపై దృష్టి సారించాలి


మాట్లాడుతున్న అదనపు సీఈఓ ఎస్.రజనీకుమారి

కోవూరు : రాష్ట్రీయ గోకుల్ మిషన్ పథకం ద్వారా పెయ్యదూడల ఉత్పత్తిపై దృష్టి సారించాలని ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ అదనపు సీఈఓ డాక్టర్ ఎస్.రజనీకుమారి తెలిపారు. స్థానిక శాంతినగర్‌లో ఉన్న పశు వైద్యశాల ప్రాంగణంలో రైతులకు మినరల్ మక్చర్‌తో పాటు పలు మందులను ఆమె గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ఈ పథకం ద్వారా ఒక్కో పశువుకు రూ.500 చెల్లిస్తే రూ.850లను ప్రభుత్వమే సబ్సిడీతో చెల్లిస్తుందన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో ఇప్పటివరకు 27,418 కత్రిమ గర్భదారణ చేశామని తెలిపారు.

జీవకోటికి మొక్కలే ప్రాణవాయువు

మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యత చేపట్టినప్పుడే అవి జీవకోటికి ప్రాణవాయువును ఇస్తాయని ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయకుమార్ తెలిపారు. కొత్తూరులోని పశుగణాభివృద్ధి సంస్థ కార్యాలయ ప్రాంగణంలో ఆ సంస్థ అదనపు సీఈఓ రజనీకుమారితో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కల పెంపకాన్ని ఒక ఉద్యమంలా చేపట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పశు సంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బి.మహేశ్వరుడు, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎం.నాగమణి తదితరులు ఉన్నారు.

ఆక్రమణలు తొలగించాలని ఆందోళన

మనుబోలు : పాఠశాల స్థలంలో ఆక్రమణలు తొలగించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు మనుబోలు–పొదలకూరు రహదారిపై గురువారం బైఠాయించి ఆందోళన చేశారు. దీనికి సీపీఎం నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యురాలు అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ మడమనూరు పాఠశాలకు వందేళ్ల చరిత్ర ఉందని, అలాంటి పాఠశాల స్థలాన్ని ఆక్రమించుకుని ఇళ్లు నిర్మించుకోవడమే కాకుండా స్థలంలో పశువులను కట్టేస్తూ అపరిశుభ్రం చేస్తున్నారన్నారు. దీనిని జిల్లా విద్యాశాఖతో పాటు మంత్రి కాకాణి దృష్టికి తీసుకుపోతామన్నారు.

చేపలవేటకు వెళ్లి వృద్ధుడి మృతి


మృతుడు రామ్మూర్తి

ఇందుకూరుపేట : చేపలవేటకు వెళ్లి ఓ వృద్ధుడు మృతిచెందిన ఘటన మండలంలోని గంగపట్నం పల్లిపాళెం వద్ద చోటుచేసుకోంది. పోలీసుల కథనం మేరకు.. పొన్నవాడ రామ్మూర్తి(60) అనే వృద్ధుడు బుధవారం సాయంత్రం సమీపాన ఉన్న ఉప్పుటేరులో చేపల వేటకు వెళ్లాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు నీటలో మునిగిపోయాడు. రాత్రి అయిన ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఉప్పుటేరు వద్ద గాలించారు. అయినా అతని ఆచూకీ తెలియలేదు. కాగా గురువారం ఉదయం నీటిలో రామ్మూర్తి మృతదేహం తేలడంతో కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు. కాగా దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

ఆయుర్వేదంతో రోగాలు మాయం


వృద్ధురాలిని పరీక్షిస్తున్న డాక్టర్ జగదీశ్వరి

మనుబోలు : ఆయుర్వేదంతో మొండి రోగాలను సైతం మాయం చేయవచ్చని మడమనూరు ఆయుర్వేద వైద్యురాలు అప్పిన జగదీశ్వరి అన్నారు. మడమనూరు గ్రామంలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆయుర్వేద చికిత్స వల్ల ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

అయ్యప్పస్వామికి విశేష పూజలు

పొదలకూరు : పట్టణంలోని అయ్యప్పస్వామి దేవస్థానం ప్రాంగణంలో స్వామి భక్తులు 46వ అంబళపూజను బుధవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

- అయ్యప్పస్వామి దేవస్థానం సన్నిధిలో గురువారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం వేడుకగా స్వామివారి గ్రామోత్సవం జరిగింది. బాణసంచా, మేళతాళాలతో అయ్యప్పభక్తులు గ్రామోత్సవంలో పాల్గొన్నారు.

క్లుప్తంగా

సాయినాథునికి విశేష పూజలు



ప్రత్యేకాలంకరణలో సాయిబాబా

పొదలకూరు : పట్టణంలోని శిరిడీ సాయిబాబా మందిరంలో అర్చకులు గురువారం విశేష పూజలు నిర్వహించారు. ఉదయం అభిషేకాలు, అష్టోత్తర, సహస్రనామ పూజలు, మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. శాశ్వత ఉభయకర్తల గోత్ర నామాలతో పూజలు, సాయంత్రం మందిరంలో భక్తుల భజనలు, రాత్రి పల్లకిసేవ గావించారు. శేజ్ హారతితో పూజా కార్యక్రమాలు ముగిశాయి.

జాతీయ పోటీలకు పల్లిపాడు విద్యార్థిని



శ్రావ్య

ఇందుకూరుపేట : జాతీయ బాల్‌బ్యాడ్మింటన్(అండర్-14) పోటీలకు మండలంలోని పల్లిపాడు ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని ఎన్.శ్రావ్య ఎంపికైనట్లు హెచ్ఎం డి.జ్ఞాన ప్రసన్న గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర జట్టులో చోటు సాధించిందని ఆమె తెలిపారు. ఈ నేపథ్యంలో విద్యార్థిని శ్రావ్యతో పాటు వ్యాయామ ఉపాధ్యాయులను హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

మెహెజబీన్‌కు సన్మానం



వెంకటాచలం : స్త్రీవాద రచయిత్రి మెహెజబీన్‌ను మండలంలోని సరస్వతీనగర్ వద్ద ఉన్న ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రంలో గురువారం ఘనంగా సన్మానించారు. మెహెజబీన్ చేసిన సాహిత్య కృషికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల వైఎస్సార్ జీవన సాఫల్య పురస్కారాన్ని అందించి గౌరవించారు. దీంతో ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం డైరెక్టర్ మాడభూషి సంపత్‌కుమార్, సిబ్బంది కలిసి మెహెజబీన్‌ను ఆహ్వానించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు కవులు ఆమె సాహిత్య కృషి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాతూరి అన్నపూర్ణ, డాక్టర్ పెళ్లకూరు జయప్రద, కాళిదాసు పురుషోత్తం, లతీఫ్ కుట్టి తదితరులు పాల్గొన్నారు.

మేలు చేసిన ప్రభుత్వాన్ని ఆదరించండి



కోవూరు : పథకాల బోర్డును ఆవిష్కరించిన పార్టీ నేతలు



కోవూరు : వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరణలో పార్టీ నేతలు



బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : నాగమాంబపురంలో..

కోవూరు : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశారని, ప్రజలు కూడా ఆలోచించి మేలు చేసిన ప్రభుత్వాన్ని ఆదరించాలని డీఏఏబీ చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో 'ఏపీకి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్నివర్గాలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మేలు జరిగిందన్నారు. గతంలో పింఛన్ కోసం గంటల తరబడి ఎండలో నిలబడాల్సిన పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం ప్రతినెలా 1వ తేదీ వేకువజామునే ఇంటి తలుపు తట్టి పింఛన్ అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 87 శాతం కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జరిగిన మేలును గుర్తుచేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరణ

'ఏపీకి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమంలో భాగంగా స్థానిక పంచాయతీ కార్యాలయ సమీపంలో వైఎస్సార్‌సీపీ జెండాను పార్టీ నేతలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీహరి, ఎంపీపీ టి.పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్.మల్లికార్జున్‌రెడ్డి, సర్పంచ్ విజయ, బొంథిలి కార్పొరేషన్ చైర్మన్ కిశోర్ సింగ్, నేతలు కె.ప్రసాద్, శివకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాగమాంబపురంలో..

బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : మండలంలోని నాగమాంబపురం గ్రామంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సీహెచ్ సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో 'ఏపీకి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం గురువారం నిర్వహించారు. మొదట నాగమాంబపురం సచివాలయంలో సంక్షేమ పథకాల చార్టును ఆవిష్కరించారు. అనంతరం పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం సతీష్‌రెడ్డి మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎం.శ్రీనివాసులు, సర్పంచ్ జి.వెంకటరమణమ్మ, కె.మహేష్ పాల్గొన్నారు.

అట్టహాసంగా..

విడవలూరు : మండల కేంద్రంలోని అంకమ్మ దేవాలయం సెంటర్‌లో నిర్వహించిన 'ఏపీకి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం అట్టహాసంగా సాగింది. ముందుగా వైఎస్సార్‌సీపీ నేతలు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సచివాలయ బిట్-1, బిట్-2లో సంక్షేమ పథకాల బోర్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పూండ్ల అచ్యుత్‌రెడ్డి మాట్లాడుతూ నాలుగున్నరేళ్ల కాలంలో ఒక్క విడవలూరు సచివాలయ పరిధిలోనే రూ.40 కోట్ల నిధులు సంక్షేమ పథకాల ద్వారా నేరుగా లబ్ధిదారులకు చేరిందన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల గౌరవాధ్యక్షుడు కాటంరెడ్డి నవీన్‌రెడ్డి, జెడ్పీటీసీ తుమ్మల లక్షయ్య, ఎంపీపీ భవానమ్మ, పార్టీ మండల కన్వీనర్ బెజవాడ గోవర్ధన్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

జరిగిన సంక్షేమాన్ని తెలియజేయండి

కొడవలూరు : రాష్ట్ర ప్రభుత్వం ద్వారా జరిగిన సంక్షేమాన్ని ప్రతి కుటుంబానికి వివరించాలని ఎంపీడీఓ పి.సుబ్రహ్మణ్యం కోరారు. 'ఏపీకి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమంలో భాగంగా కొడవలూరు సచివాలయ ప్రాంగణంలో సంక్షేమం, అభివృద్ధిని వివరించే బోర్డును గురువారం ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందన్నారు. అంతేకాకుండా గ్రామస్థాయిలో పాలన సాగుతోందన్నారు. ఈ విషయాలను సమగ్రంగా వివరించాల్సిన బాధ్యత వలంటీర్‌లు, గృహ సారథులపై ఉందని సూచించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య మాట్లాడుతూ ప్రతి పేదవాడికీ మేలు జరిగేలా నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు పసుపులేటి సరోజనమ్మ, ఎంపీపీ గాలి జ్యోతి, సర్పంచ్ కామాక్షి, పార్టీ నేతలు అడపాల మోహనకృష్ణ, కొప్పోలు నాగేశ్వరరావు, నీలి నాగేశ్వరరావు, పొబ్బా రవి, ఎన్.చిన్నా, కొండా శ్రీనివాసులురెడ్డి, మనోహర్, మాణిక్యరావు, పంచాయతీ కార్యదర్శి జి.రాధాకృష్ణ, వలంటీర్‌లు, గృహ సారథులు పాల్గొన్నారు.



విడవలూరు మండల కేంద్రంలో..



కొడవలూరు మండల కేంద్రంలో..

అనుమతులు తప్పనిసరి

• ఎస్సై ఆంజనేయులు

విడవలూరు : బాణసంచా విక్రయాలు జరిపే వారు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని ఎస్సై ఆంజనేయులు తెలిపారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. అనుమతులు లేకుండా బాణసంచా విక్రయించినా, తయారు చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలకు తగినట్లు షాపులను ఏర్పాటు చేసుకోవాలని, షాపు ఉండే ప్రాంతంలో అగ్నిమాపక యంత్రాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి



మాట్లాడుతున్న ఎంపీపీ పార్వతి

కోవూరు : మండల పరిధిలో బాల్య వివాహాలను పూర్తిస్థాయిలో అరికట్టాలని ఎంపీపీ టి.పార్వతి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను గ్రామస్థాయిలో ప్రజలకు వివరించాలన్నారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైన దృష్ట్యా సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండేలా ఆరోగ్య సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హత కలిగిన ప్రతిఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. మూడు నెలలకు ఒక పర్యాయం జరిగే ఇలాంటి సమావేశాలకు మండలంలోని అన్నిశాఖల అధికారులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలువురు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు సోమశిల జలాశయం నుంచి రెండో పంటకు నీరు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరగా.. అందుకు డీఏఏబీ చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి సమాధానమిస్తూ ఈనెల 14వ తేదీ ఇరిగేషన్ సమావేశం ఉందని, దీనిపై అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారిస్తారన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, సొసైటీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి, ఎంపీడీఓ శ్రీహరి పాల్గొన్నారు.

పొదలకూరు నిమ్మధరలు (కిలో)

పెద్దవి	: రూ.50
సన్నవి	: రూ.20
పండ్లు	: రూ.6



చట్టాలపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న అడిషనల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కాత్యాయని

కోవూరు : ప్రతిఒక్కరికీ చట్టాలపై మరింత అవగాహన అవసరమని అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జె.కాత్యాయని తెలిపారు. జాతీయ న్యాయ సేవా దినోత్సవాన్ని పురస్కరించుకుని కోవూరులోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో గురువారం మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధానంగా బాల్య వివాహాలను పూర్తిస్థాయిలో కట్టడి చేయాలన్నారు. దీనిపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ విషయాన్ని అంగన్‌వాడీ కార్యకర్తలు గ్రామీణ ప్రాంతాల్లోని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది ఐక్యా శేషమ్మ, కోవూరు బార్ అసోసియేషన్ కార్యదర్శి స్టాలిన్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రాధిక, లక్ష్మీప్రసన్న పలు సూచనలు చేశారు.

వర్సిటీ పోటీలకు వెంకటేశ్వర విద్యార్థులు

కొడవలూరు : నార్తురాజుపాళెంలోని శ్రీవెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు అనంతపురం జేఎన్‌టీయూ స్థాయిలో జరిగే ఖోఖో పోటీలకు ఎంపికయ్యారు. కళాశాలలో సీఎస్సీ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కె.చైతన్య, ఎస్కే ఫరియా ప్రతిభ కనబరచి ఈ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా చైతన్య, ఫరియాను కళాశాల చైర్మన్ డాక్టర్ పి.గుణశేఖర్, ప్రిన్సిపల్ వి.అనిల్‌కుమార్, ఫిజికల్ డైరెక్టర్‌లు ఆర్.ప్రసాద్, సతీష్, యాసిన్ అభినందించారు.